క్లుప్తంగా

పెండింగ్ పనులు వెంటనే చేపట్టాలి: మంత్రి సబితారెడ్డి

హుడాకాంప్లెక్స్: మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్‌లో పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని మంత్రి సబితారెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భగత్ సింగ్‌నగర్‌లో మహిళా భవన్, బాపూనగర్‌లో మహిళాభవన్, అంబేద్కర్ నగర్‌లో సీసీ రోడ్లు, లక్ష్మి నగర్, ఎస్‌బీఐ కాలనీలో పార్కు పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, సూపరింటెండెంట్ ఇంజనీర్ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆలీఖాన్‌ను కలిసిన జంగారెడ్డి



ఆలీఖాన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జంగారెడ్డి

కందుకూరు: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కో–ఇన్‌చార్జిగా వచ్చిన ఏఐసీసీ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్‌ను సోమవారం గాంధీభవన్‌లో పీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు ఏనుగు జంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్‌చార్జిగా మాణిక్‌రావు థాకరేను ఏఐసీసీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హస్తం పార్టీ.. రాష్ట్ర కో–ఇన్‌చార్జిగా మన్సూర్ ఆలీఖాన్‌ను నియమించడం విశేషం.

ఎన్‌ఎస్‌యూఐ నూతన కమిటీ ఎన్నిక



ప్రవీణ్‌కు నియామకపత్రం అందజేస్తున్న షాబుద్దీన్

కడ్తాల్: విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడాలని ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముద్విన్ గ్రామ ఎన్‌ఎస్‌యూఐ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గ్రామ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా షఫీ, జశ్వంత్‌తో పాటు, మరికొంతమందితో నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, సురేందర్‌రెడ్డి, స్వామి, నర్సింహ, మల్లేశ్, రాజేశ్, శ్రీకాంత్, ఇమ్రాన్‌బాబా, శివకుమార్, రాజు, మహేందర్, పవన్, దర్శన్, మహేశ్ ఉన్నారు.

కిటకిటలాడిన సీహెచ్‌సీ



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

యాచారం: ఎడతెరిపి లేని వర్షాలు, పంచాయతీ సిబ్బంది సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించింది. దీంతో ప్రజలు పలు రోగాలబారిన పడుతున్నారు. సోమవారం ఒక్క రోజే యాచారం సీహెచ్‌సీకి 200 మందికి పైగా రోగులు వచ్చారు. అందులో 20 మందికి పైగా వాంతులు, విరేచనాలతో ఆస్పత్రిలో చేరారు. కొందరికి గ్లూకోజ్ ఎక్కించారు. మరికొందరికి మందులు అందజేసి ఇంటికి పంపించారు. నక్కర్తమేడిపల్లి, యాచారం, మంతన్‌గౌరెల్లి, గునుగల్, మొండిగౌరెల్లి, నందివనపర్తి, నల్లవెల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల నుంచి రోగులు అధిక సంఖ్యలో ఆస్పత్రికి వచ్చారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: నిరుపేదల ఇండ్ల నిర్మాణాలకు ఉప్పల ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూతనందిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని లింగారావుల్లికి చెందిన చెన్నయ్య ఇంటి నిర్మాణానికి ఇసుక, సిమెంట్, ఇటుక, కాంక్రీట్ తదితర మెటీరియల్‌ను ఉప్పల ట్రస్టు సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, సర్పంచ్ ఎల్లమ్మ, ఉప సర్పంచ్ మణికంత, తిరుపతయ్య, యాదయ్య, బ్లడ్ బ్యాంక్ క్యాంపు చైర్మన్ అంజిరెడ్డి, వార్డు సభ్యుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

దంచికొట్టింది

ఇబ్రహీంపట్నం: మండలంలో సోమవారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై సుమారు గంటన్నరపాటు ఏకధాటిగా వర్షం కురిసింది. మండల పరిధిలోని ఇబ్రహీంపట్నంలో సాయంత్రం ఆరున్నర నుంచి 8 గంటల వరకు జోరుగా వర్షం కురిసింది. దండుమైలారంలో అత్యధికంగా 7 సెంటీ మీటర్లు, మంగళ్‌పల్లిలో 3.5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది.

సమస్యలపై గళమెత్తిన సభ్యులు

కందుకూరు: సమస్యలపై సభ్యులు గళమెత్తారు. సమస్యలను అధికారుల దృష్టికి తెస్తున్నా పట్టించుకోవడం లేదని నిలదీశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరాములు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సర్వసభ్య సమావేశం రసాబాసగా సాగింది. పలువురు ఎంపీటీసీలు సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించారు. మిషన్ వాత్సల్య పథకం గురించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వివరిస్తుండగా గ్రామాలకు ఎప్పుడు వచ్చారని సభ్యులు యాదయ్య, రాజశేఖర్‌రెడ్డి, ఎల్లారెడ్డి నిలదీశారు. రాచులూరు చౌట చెరువులో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఎంపీటీసీ బాల్‌రాజు తెలిపారు. లేమూరులోని కనకాల కంట నుంచి మట్టి తరలిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎంపీటీసీ యాదయ్య ప్రశ్నించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎత్తివేయాలని అన్నోజిగూడ సర్పంచ్ ఇందిర.. తాగునీటి సమస్యపై కొత్తూర్ ఎంపీటీసీ జ్యోతి, బేగరికంచె సర్పంచ్ సరళమ్మ, గూడూరు, గుమ్మడవెల్లి సర్పంచులు శ్రీదేవి, ప్రభాకర్ ప్రశ్నించారు. వర్షాలకు రోడ్లు అధ్వానంగా మారాయని, మరమ్మతులు చేయాలని ఆకులమైలారం ఎంపీటీసీ పద్మ, ఎంపీటీసీ రాములు మీర్‌ఖాన్‌పేట సర్పంచ్ జ్యోతి, అధికారులను నిలదీశారు.

ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించాలి

రోడ్లపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ నేదునూరు, అగర్‌మియాగూడ, దెబ్బడగూడ, బాచుపల్లి సర్పంచులు రామకృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రావణి, శ్రీనివాస్, కొత్తూర్, ముచ్చర్ల ఎంపీటీసీలు జ్యోతి, మల్లేష్ కోరారు. వీధి కుక్కలు వృద్ధులు, చిన్నపిల్లలపై దాడి చేస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని కొత్తూర్ సర్పంచ్ వసంత, ఎంపీటీసీ బాల్‌రాజు కోరారు. కుక్కలు, పందులు, కోతుల నివారణ చర్యల కోసం కలెక్టర్‌కు నివేదిక పంపుతామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. నేదునూరులో టీచర్లు సమయానికి రావడంలేదని, సర్పంచ్ రామకృష్ణారెడ్డి, మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలంటూ ముచ్చర్ల ఎంపీటీసీ మల్లేష్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో జెడ్పీటీసీ జంగారెడ్డి, వైస్ ఎంపీపీ శమంత, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

ఇళ్ల స్థలాల కోసం వినతి

కందుకూరు: మండలంలోని కొత్తూర్‌లోని సర్వే నంబర్ 210లో ఉన్న 7 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామంలోని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని సర్పంచ్ వసంతకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 2007లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ పత్రాలు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ భూమిని కుల సంఘాలకు కేటాయిస్తున్నారని, వాటిని రద్దు చేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శేఖర్, యాదయ్య, నాయకులు ప్రభాకర్‌గౌడ్, అశోక్, నర్సింహా పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కందుకూరు: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సమ్మె సోమవారం 19వ రోజుకు చేరింది. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం బాలరాజ్ మాట్లాడుతూ 19 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కారోబార్ల సంఘం అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, దశరథ, గణేశ్, రాములు, అంజయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమరయ్య విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు, సీఐటీయూ నేతలు

నిధుల మంజూరుపై హర్షం



బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అర్జున్

బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన మంత్రి సబితారెడ్డికి బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్ ధన్యవాదాలు తెలిపారు. 28వ డివిజన్‌లోని శ్రీనిలయం టౌన్‌షిప్ కాలనీలో సోమవారం బీటీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్, బడంగ్‌పేట్ కార్పొరేటర్, సూర్ణగంటి అర్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ శ్రీనిలయం టౌన్‌షిప్‌లో బీటీ రోడ్డు పనుల కోసం హెచ్‌ఎండీఏ నుంచి రూ.1.25 కోట్ల నిధులను మంత్రి మంజూరు చేయించారని తెలిపారు. డివిజన్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మాడ్రన్ జిల్లా పరిషత్ ఉన్నత భవనం పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టు వెంకటేశ్, శర్మ, శివాణిరెడ్డి, మురళి, అనిల్, యాదయ్య, సూర్యతేజ్, కిట్టు, శివ, శంకర్‌రెడ్డి, ఆర్ ఎంఆర్, శ్రీనిలయ, జనప్రియా, శ్రీకృష్ణ, మాతృశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జాబితా తయారీలో బీఎల్వోల పాత్ర కీలకం



బీఎల్‌ఓల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

తహసీల్దార్ మహమూద్ అలీ

మహేశ్వరం: ఓటరు జాబితాలో తప్పులు లేకుండా రూపొందించాలని, బీఎల్‌ఓ (బూత్ లెవల్ ఆఫీసర్స్)లను మహేశ్వరం తహసీల్దార్ మహమూద్ అలీ ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్‌ఓల పాత్ర కీలకమన్నారు. సోమవారం మండలంలో ఉన్న బీఎల్‌ఓలతో తహసీల్దార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. కొత్త ఓట్ల నమోదు, తొలగింపులో ఖచ్చితమైన ఆధారాలు ఉంటేనే మార్పులు చేర్పులు చేయాలన్నారు. ఓటరుకు ఆధార్‌కార్డు లింక్ చేస్తామన్నారు. అంతకుముందు బీఎల్‌ఓలకు బీఎల్‌ఓ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవత, ఆర్ఐలు పావని, స్వర్ణ కుమారి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని నవచైతన్య కాలనీకి చెందిన కుమారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఆమనగల్లు పట్టణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కుమారి కుటుంబ సభ్యులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. టీఆర్‌ఎస్ సీనియర్ నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, పోలెపల్లి ఎంపీటీసీ దోనాదుల కుమార్, నాయకులు పత్యానాయక్, జంగయ్య, కేశవులు, ఖలీల్, శ్రీను, వెంకటేశ్, పంతునాయక్, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఆమనగల్లు: మాడ్గుల మండలం సంద్రలగడ్డతండా గ్రామ పరిధిలోని తోడేలుగుండు తండాకు చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నివాసంలో సోమవారం నాయకులు శంకర్‌నాయక్, రతన్‌నాయక్, సీత్యానాయక్, రాములునాయక్‌లతో పాటు పలువురు యువకులకు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని, కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, సర్పంచ్ మంజుల, నాయకులు సరిరాం, జైపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించండి



సీఐ, ఎస్ఐను సన్మానిస్తున్న నాయకులు

సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బల్‌రాంనాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బల్‌రాంనాయక్‌ను సోమవారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జక్కు అనంతరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్టె నారాయణ, మాడ్గుల మండలం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రవితేజ, బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ పూర్తి సహకారం అందిస్తామని నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, శంకర్, పరమేశ్, వెంకటయ్య, జంగయ్య, మైసయ్య, కాశయ్య, కుమార్, నర్సింహా, గణేశ్, కేశవులు, విజేందర్, నరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు: కేటీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకులు

కందుకూరు: ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం కందుకూరు చౌరస్తాలో బీఆర్‌ఎస్ నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నాయకుడు మేఘనాథ్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్ నాయకులు రామకృష్ణ, ఉదయ్‌ముదిరాజ్, రాజు, నరేశ్, రాకేశ్‌రెడ్డి, సురేందర్, ఉమాకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

బడంగ్‌పేట్: ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో బడంగ్‌పేట కార్పొరేషన్ రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఆనంద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జంగారెడ్డి, సంతోష్, తదితరులున్నారు.

బంగారు తెలంగాణ నిర్మాణం కోసం కేటీఆర్ కృషి

మీర్‌పేట్: బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని మీర్‌పేట్ బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి తెలిపారు. లలితానగర్ చౌరస్తాలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కేటీఆర్ ఎన్నో పరిశ్రమలు తెచ్చారని తెలిపారు. దీనివల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ

హుడాకాంప్లెక్స్: ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం సరూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విక్టోరియా మెమోరియల్ హోమ్ రెస్పిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం నోట్‌బుక్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల మధ్య కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భరత్



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆగస్టు 1న నిర్వహించే మార్పుకోసం మహా ఉద్యమం చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్లను ఏబీవీపీ నాయకులు విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ సర్కార్ ప్రభుత్వ విద్యను కార్పొరేట్ చేతుల్లో పెడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలోని బాసర ఐఐఐటీతో పాటు ఇతర హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించే కథనభేరి సభకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, ఏబీవీపీ నాయకులు మల్లేశ్, సురేశ్, సాయి, సుమన్‌నాయక్, శంకర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తలకొండపల్లిలో బీజేపీ ఇంటింట ప్రచారం

తలకొండపల్లి: బీజేపీ సీనియర్ నాయకుడు తల్లోజు ఆచారి మంగళవారం మండలంలో పర్యటించనున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవిగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొంటారన్నారు. మండల పరిధిలోని రాంపూర్, సంఘాయిపల్లి, చౌదర్‌పల్లి, మాదాయిపల్లి, ఇస్రాయిపల్లి, చెన్నంపల్లి, వెంకటాపూర్, అంతారం, వెల్జాల్ తదితర గ్రామాల్లో పర్యటిస్తారని చెప్పారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

గొర్రెల పంపిణీ చేపట్టండి

ఎంపీడీఓకు సంఘం నేతల వినతి

మంచాల: గొర్ల కాపర్లకు వెంటనే గొర్రెలను పంపిణీ చేయాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకుడు వెంకటేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మంచాల మండల కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌కు ఈమేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. చెన్నారెడ్డిగూడ గ్రామంలో 150 మంది గొర్లకాపర్లు ఉన్నారని తెలిపారు. గ్రామంలో ఇప్పటివరకు మొదటి విడత కూడా గొర్ల పంపిణీ చేయలేదన్నారు. రెండో విడుత ఇస్తామని చెప్పడం తప్ప ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో అర్హులందరికీ గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేష్, నాయకులు వెంకటేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పిస్తా

ఎల్‌బీనగర్: నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పిస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. జలమండలి అధికారులతో కలిసి సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గతంలో వాటర్ వర్క్స్ ఎండీగా దానకిషోర్ ఉన్నప్పుడు ఎల్‌బీనగర్‌కు 48 కిలో మీటర్ల వాటర్ పైప్‌లైన్ మంజూరు చేశారని దానిలో ఇప్పటి వరకు 28 కిలో మీటర్ల పూర్తయిందన్నారు. నియోజకవర్గంలో 80 శాతం ఇళ్లకు మంచి నీటి సౌకర్యం కల్పించామని త్వరలో పూర్తి స్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు నూతనంగా ఏర్పడిన కాలనీలకు ముందుగా మంచి నీటి సౌకర్యం కలిపించడానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ సీజీఎం అమరేందర్ రెడ్డి, జీఎంలు బలరాంరాజు, వినోద్, అధికారులు సరిత, రవీందర్‌రెడ్డి, రమ్యభారతి పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

క్రమశిక్షణతో చదువుకోవాలి



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న దశరథ్‌నాయక్, అతిథులు

కడ్తాల్: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, గ్రామ అధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, సులోచన, ఎంపీటీసీలు మంజుల, లచ్చిరామ్‌నాయక్, ఉప సర్పంచ్ రామకృష్ణ, రమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు లక్ష్మణ్‌చారి, శ్రీను, శ్రీకాంత్, ఇర్షాద్, పాఠశాల ఎస్ఓ అనిత ఉన్నారు.